తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్
ఆదివారం
8 డిసెంబర్ 2024
పేజీలు : 08



## మూసీ అభివృద్ధితో హైదరాబాద్‌కు
# మరింత ఖ్యాతి

### అభివృద్ధికి శ్రీకారం చుట్టిన సీఎం రేవంత్ రెడ్డి

- గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం ఖాయం
- 2 లక్షల రుణమాఫీతో దేశం దృష్టి సారించిన తెలంగాణ
- లోకల్ బాడీ ఎన్నికల్లో గెలిపించి సీఎం రేవంత్ రెడ్డికి బహుమతిగా ఇస్తాం
- ఆ రెండు పార్టీలు కలిపి కాంగ్రెస్ ప్రభుత్వంపై విష ప్రచారం
- 6 గ్యారంటీల అమలుతో రాష్ట్రం మరింత అభివృద్ధి

**కూకట్ పల్లి, డిసెంబర్ 07 (జనంసాక్షి) :**
గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించి సీఎం రేవంత్ రెడ్డికి బహుమతిగా ఇస్తామని మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు హరివర్ధన్ రెడ్డి అన్నారు. ప్రజా పాలన విజయోత్సవ కార్యక్రమంలో భాగంగా కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ బి బ్లాక్ కమిటీ ఆధ్వర్యంలో కూకట్పల్లి నియోజకవర్గం మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి సాధు ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో ఆసియాలో అతిపెద్ద కాలనీగా పేరుందిన కూకట్ పల్లి హౌసింగ్ బోర్డ్ కాలనీలో టెంపుల్ బస్ స్టాప్ లో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ విజయోత్సవ సభా కార్యక్రమానికి హరివర్ధన్ రెడ్డి,కార్పొరేషన్ చైర్మన్ కాల్వ సుజాత.. కూకట్పల్లి నియోజకవర్గం ఇంచార్జ్ బండి రమేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరు గ్యారెంటీ ల హామీతో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని అయితే గత ప్రభుత్వం కేసీఆర్ హయంలో ఆర్థిక విధ్వంసం చేసిందన్నారు. ప్రజల కోసం సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రవేశ పెడుతుంటే భారత రాష్ట్ర సమితి భారతీయ జనతా పార్టీలు ఏకమై అడ్డుకొని ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆరోపించారు. రెండు లక్షల రుణమాఫీ చేసి కాంగ్రెస్ ప్రభుత్వం దేశం ➤ మిగతా 2లో..



## ప్రజల్లో చైతన్యం తీసుకురావడానికి...
# గ్రంథాలయాలు

### నూతన గ్రంథాలయ భవనాని ప్రారంభించిన జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 07 (జనం సాక్షి):**
గ్రామ గ్రామాన గ్రంథాలయాలను ఏర్పాటు చేయాలన్నది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉద్దేశం అని జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి అన్నారు.శనివారం రంగారెడ్డి జిల్లా షాబాద్ మండల కేంద్రంలో 80 లక్షల నిధులతో నూతనంగా నిర్మించిన గ్రంథాలయ భవనాన్ని ప్రారంభించిన జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి, చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య. ఈ సందర్భంగా ➤ మిగతా 2లో..

## మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడమే
# ప్రజా ప్రభుత్వ లక్ష్యం

### ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి


2

## శ్రీ చైతన్య హైస్కూల్ విద్యార్థులకు తీవ్ర అస్వస్థత

**కుత్బుల్లాపూర్ డిసెంబర్ 7 (జనం సాక్షి)**
కుత్బుల్లాపూర్ నియోజక వర్గం చింతల్ లోని శ్రీ చైతన్య హైస్కూల్లో విద్యార్థులు శనివారం అకస్మాత్తుగా తీవ్ర అస్వస్థకు గురయ్యారు. పాఠశాల భవనం మూడో అంతస్తులో బాత్రూం క్లీన్ చేస్తుండగా యాసిడ్ కింద పడడంతో వాసనకు విద్యార్థులు రక్తపు వాంతులు చేసుకున్నారు. అనుకోని సంఘటనతో ఆందోళనకు గురైన పాఠశాల యాజమాన్యం విద్యార్థులను స్థానిక ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. దాదాపు 50 మంది విద్యార్థులు అస్వస్థతకు గురైనట్లుగా సమాచారం. విషయం తెలుసుకున్న విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాల ఆవరణలో ఆందోళన చేపట్టారు. తమకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా ఆస్పత్రిలో చేర్పించడంపై వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. శ్రీ చైతన్య యాజమాన్యంపై కేసు నమోదు చేయాలని వారు డిమాండ్ చేశారు.



## ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు అందించడమే లక్ష్యం

### కాంగ్రెస్ పార్టీ పూర్వవైభవం కోసం అవిశ్రాంతంగా కృషి చేస్తా : డి. నగేష్ నాయక్


2

# ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు అందించడమే లక్ష్యం

- **కాంగ్రెస్ పార్టీ పూర్వవైభవం కోసం అవిశ్రాంతంగా కృషి చేస్తా: డి. నగేష్ నాయక్**



**శేరిలింగంపల్లి, డిసెంబర్ 07 (జనంసాక్షి) :** భారతదేశ చరిత్రలో ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజా సంక్షేమ పథకాల అమలులో ఒక విప్లవాత్మక అడుగు అని, తెలంగాణ రాష్ట్రం ఘనమైన అభివృద్ధిని సాధించాలంటే కాంగ్రెస్ పార్టీని ప్రజలు కడుపులో పెట్టి చూసుకోవాలని భారత జాతీయ కాంగ్రెస్ శేరిలింగంపల్లి నియోజకవర్గం మాదాపూర్ డివిజన్ నూతన అధ్యక్షులు డి. నగేష్ నాయక్ పేర్కొన్నారు. ఈ మేరకు మాదాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం ఏర్పాటుచేసిన ప్రత్యేక సమావేశంలో రాష్ట్ర ఎంబిసి కార్పొరేషన్ చైర్మన్ జేరిపాటి జైపాల్, శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి వాలిదాసు జగదీశ్వర్ గౌడ్, నియోజకవర్గ పార్టీ కోఆర్డినేటర్ రఘునందన్ రావు తదితరులతో కలిసి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల ఆశీర్వాదంతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ప్రజలతోపాటు శేరిలింగంపల్లి నియోజకవర్గం అభివృద్ధి కోసంసైతం తమచిత్తశుద్ధిని చాటుకుంటుందని భరోసాను వ్యక్తంచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలనను కొనసాగిస్తూ ఓవైపు సమస్యల పరిష్కారానికి కృషిచేస్తూనే మరోవైపు తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రగామి రాష్ట్రంగా తీర్చిదిద్దడానికి కృషి చేస్తుందన్నారు. చేయాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో గ్రేటర్ హైదరాబాద్ ఓ ప్రత్యేకతను సంతరించుకుంటే గ్రేటర్ హైదరాబాద్ లోనే మరింత ప్రత్యేకత కలిగిన నియోజకవర్గంగా శేరిలింగంపల్లి నిలిచిందన్నారు. సుదీర్ఘకాలంగా కాంగ్రెస్ పార్టీ నిర్మాణంలో, పార్టీ ఆశయాలను ప్రజలకు చేరవేయడంలో మాదాపూర్ డివిజన్ మాజీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డి. సురేష్ నాయక్ సేవలు విస్మరించలేనివని గుర్తు చేస్తూ ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. సురేష్ నాయక్ కు కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలతో మూడు దశాబ్దాల అనుభవం ఉందని, ఆయన సోదరునిగా అదే స్ఫూర్తిని కొనసాగిస్తూ కాంగ్రెస్ పార్టీ విధివిధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లడానికి కృషి చేస్తానని ఈ సందర్భంగా నగేష్ నాయక్ భరోసాని వ్యక్తం చేశారు. మాదాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా తనకు అవకాశాన్ని కల్పించిన రాష్ట్ర ఎంబిసి చైర్మన్ జేరిపాటి జైపాల్, శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి వాలిదాసు జగదీశ్వర్ గౌడ్, శేరిలింగంపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ తదితరులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చల్లా నర్సింహారెడ్డి తదితరుల నేతృత్వంలో తెలంగాణ రాష్ట్రం తిరుగులేని అభివృద్ధిని సాధిస్తుందని, ప్రజా సంక్షేమ పథకాల అమలులో తమ వంతు ఉడతా భక్తిని ప్రదర్శిస్తూ పథకాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లడానికి తన వంతు ప్రయత్నాన్ని నిజాయితీగా కొనసాగిస్తానని నూతన అధ్యక్షులు నగేష్ నాయక్ వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మాదాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు సురేష్ నాయక్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# శామీర్‌పేట్‌లో ఘనంగా ఖవ్వాలి కార్యక్రమం



**శామీర్ పేట్ (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్ర హజ్ కమిటీ మెంబర్ మహ్మద్ ముజీబుద్దీన్ నివాసంలో ఖవ్వాళి ఘనంగా నిర్వహించారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు గా హజ్ కమిటీ చైర్మన్ ఖుస్రోపాషా అఫ్జల్ బియాని, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మహ్మద్ ఉస్మాన్, సీనియర్ ఉద్యమకారులు కాంగ్రెస్ నాయకులు మహ్మద్ అఫ్జల్ ఖాన్, మండల అధ్యక్షులు వైఎస్ శంకర్ గౌడ్‌లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు.. ఖవ్వాళి కార్యక్రమం ప్రేక్షకులను ఎంతగానో మంత్ర ముగ్దులను చేసిందని అన్నారు. ఎంతో ఘనంగా ఖవ్వాళి కార్యక్రమం నిర్వహించిన ముజీబ్ ను నాయకులు ప్రశంసించారు. ముఖ్య నాయకులతో పాటు ముజీబ్ సోదరులు మహ్మద్ షఫీయోద్దీన్, మహ్మద్ సమీయోద్దీన్ లు నాయకులు షేక్ చాంద్ పాషా, మహ్మద్ ఫారూఖ్,నాసర్ అలీ, మహ్మద్ ఇలియాస్, ఇర్ఫాన్, నిసార్ అహ్మద్ ఖాన్, అజ్మత్ , మహబూబ్ జాని, షోయబ్,హాఫీజ్ ,నరెష్, ఆనంద్ గౌడ్, అనిల్ గౌడ్, సునీల్ రెడ్డి, గోపాల్, ఉబేద్, ఇమ్రాన్, సమీర్, అజీం, రహీం,ఫర్హాన్, తయ్యబ్, ఇస్మాయిల్, రియాజ్, తదితరులు పాల్గొన్నారు.

## సాయిరెడ్డి కాలనీలో నీటి నిల్వ సమస్య పరిష్కారానికి చర్యలు

**కార్పొరేటర్ రాజ్ జితేందర్ నాథ్**



**అల్వాల్, డిసెంబర్ 7(జనం సాక్షి):** మచ్చ బొల్లారం డివిజన్ పరిధిలోని సాయి రెడ్డి కాలనీలో తరచూ వర్షపు నీరు, డ్రైనేజ్ నీరు నిల్వ ఉండడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో కాలనీ అభివృద్ధి సంఘం విజ్ఞప్తి మేరకు కార్పొరేటర్ రాజ్ జితేందర్ నాథ్ గురువారం కాలనీని సందర్శించి సమస్యను పరిశీలించారు. సాయి రెడ్డి కాలనీ భౌగోళికంగా దిగువన ఉండడం వల్ల ప్రతి వర్షాకాలంలో నీరు నిలిచిపోతుందని కాలనీ వాసులు తెలిపారు. సమస్య తీవ్రతను అర్థం చేసుకున్న కార్పొరేటర్ ఇంజనీరింగ్ అధికారులు మహేష్ డీఈ మరియు వారి సిబ్బందితో కలిసి పరిస్థితిని పరిశీలించారు. సమస్య పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని అధికారులు మహేష్ కు సూచించారు. అలాగే, కాలనీ అభివృద్ధి సంఘం డ్రైనేజ్ లైన్ ఏర్పాటుకు వినతి పత్రం సమర్పించింది. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు దిలీప్, సభ్యులు సహదేవ్, విజయ్, లతా రెడ్డి, మహా లక్ష్మి, ఈశ్వాం అమ్మ, బిక్షపతి, దివ్య, బాల్ రెడ్డి, గోపీ, తిరుపతి అన్న తదితరులు పాల్గొన్నారు.

**శివ సాయి కాలనీలో సీసీ రోడ్డు పనుల ను పరిశీలించిన కార్పొరేటర్ రాజ్ జితేందర్ నాథ్**



మచ్చ బొల్లారం డివిజన్ పరిధిలోని శివ సాయి కాలనీలో రూ.30 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులను కార్పొరేటర్ రాజ్ జితేందర్ నాథ్ పరిశీలించారు. మొత్తం 260 మీటర్ల పొడవున రోడ్డు పనులు చేపట్టారు. ఈ సందర్భంగా, కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు జగన్, మయూర్, శ్రీనివాస్, కృష్ణకాంత్, నాగరాజ్, మోహిత్, శివ శంకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. వారు కాలనీలో డ్రైనేజ్ జంక్షన్ అభివృద్ధి అవసరాన్ని కూడా గుర్తుచేశారు. రొడ్డుపనుల పరిశీలనకు జీహెచ్ఎంసీ అధికారులు మహేష్ డీఈ, రవాళి ఏఈ, ప్రభాకర్ వర్క్ ఇన్‌స్పెక్టర్ తదితరులు హాజరయ్యారు. కాంగ్రెస్ పార్టీ నుండి సురేందర్ రెడ్డి (ప్రెసిడెంట్), వెంకటేష్, నవీన్, రాజేందర్, దేవేందర్, వెంకట్ గౌడ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.



## ఘనంగా శ్రీ మల్లికార్జున స్వామి జాతర

బషీరాబాద్,డిసెంబర్ 07 (జనం సాక్షి) మండల పరిధిలో కొర్వి చేడ్ గ్రామ శివారులో వెలసిన శ్రీ మల్లికార్జున స్వామి వారికి శని వారం రోజున భారీ ఎత్తున భక్తులు పాల్గొని రంగ రంగ వైభవంగా శ్రీ మల్లికార్జున స్వామికి బోనాలు తీసి దూప దీప నైవేద్యాలతో ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. అదేవిధంగా శ్రీ మల్లికార్జున స్వామి వారిన్ని పల్లకిలో ఊరేగింపు జరిపించారు. సుమారు గత 50 సంవత్సరాల పైబడి శ్రీ మల్లికార్జున స్వామి కి ప్రతి సంవత్సరం కర్ణాటక,మహారాష్ట్ర తదితర రాష్ట్రాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ఉపవాసాలు ఉంటూ మొక్కులు తీర్చుకుంటారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి,గ్రామ పెద్దలు నరేందర్ రెడ్డి,నవీన్ రెడ్డి, సాయి రెడ్డి, వివిధ గ్రామాల భక్తులు,తదితరులు పాల్గొన్నారు.



## ప్రజల్లో చైతన్యం తీసుకురావడానికి... గ్రంథాలయాలు

చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో గ్రంథాలయాలను విస్తరించాలని ముఖ్య ఉద్దేశమని తెలిపారు.అక్షర రూపం దాల్చిన ఒక సిరా చుక్క లక్ష మెదళ్లకు కదలిక..ఆ కదలిక సాధనమే గ్రంథాలయం అని అన్నారు. జాతీయోద్యమకాలంలో అభ్యుదయవాదులకు ఒక్కడుగు ముందుకు వేయడానికి ఆసరాగా నిలిచి వెలుగు దీపం గ్రంథాలయోధ్యమం. పుస్తక పఠనం ద్వారా ప్రజల్లో చైతన్యం తీసుకురావడానికి ఆ రోజుల్లోనే గ్రంథాలయాల స్థాపన జరిగింది.గ్రంథాలయాలో అన్ని రకాల పుస్తకాలతో పాటు మౌలిక సదుపాయాలు కల్పిస్తామని పేర్కొన్నారు. విద్యార్థులు, నిరుద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు .ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ సురేందర్ రెడ్డి,షాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కావలి చంద్రశేఖర్, మాజీ సర్పంచ్ ప్రతాప్ రెడ్డి,మాజీ ఎంపీటీసీలు కుమ్మరి చెన్నయ్య, గుండాల అశోక్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దండు రాహుల్ గుప్తా,తమ్మలి రవీందర్,అన్వర్, కేసారం అశోక్, ప్రభాకర్,మునుపటి నరసింహులు ,మహమ్మద్ ఇక్బాల్, గంధం గౌరీశ్వర్ ముదిరాజ్, తమ్మలి గౌతమ్,అన్వర్ పాషా ,జంగయ్య ,సత్యం, నరసింహులు, తదితరులు పాల్గొన్నారు.

## ....బలోపేతం చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

**పరిగి, డిసెంబర్ 7 (జనం సాక్షి):**
ప్రజా పాలన విజయోత్సవాల్లో భాగంగా శనివారం పరిగి పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటుచేసిన ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ను ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డితో కలిసి డిసిసి అధ్యక్షులు, పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి ముఖ్య అతిథిలుగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ మహిళలను సామాజికంగా, ఆర్థికంగా,రాజకీయంగా బలోపేతం చేయడానికి ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ లు దోహదపడతాయని అన్నారు. అమ్మ చేతి వంట నాణ్యతను అందించాలని నిర్వాహకులను కోరారు. ఈ కార్యక్రమంలో మహిళలు, డిసిసి ప్రధాన కార్యదర్శి హనుమంతు ముదిరాజ్, డిసిసి ఉపాధ్యక్షుడు లాల్ కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## మూసి అభివృద్ధితో హైదరాబాద్‌కు మరింత ఖ్యాతి

దృష్టిని ఆకర్షించింది అన్నారు. బిజెపి బీఆర్ఎస్ ఒక్కటేనని చీకట్లో ఒప్పందాల కుదుర్చుకొని కాంగ్రెస్ ప్రభుత్వం పై విమర్శలు చేస్తున్నాయని ఆరోపించారు. సీఎం రేవంత్ రెడ్డి హైదరాబాద్ సర్వతో ముఖాభివృద్ధికి కృషిలో భాగంగా మూసి ప్రక్షాళనతో హైదరాబాద్ నగర ఖ్యాతిని పెంచడంతోపాటుకార్పొరేషన్ చైర్మన్ కాల్వ సుజాత రంగారెడ్డి, నల్గొండ జిల్లా రైతులకు మేలు చేసే కార్యక్రమాన్ని చేపడితే బిజెపి బీఆర్ఎస్ లు అడ్డుకుంటున్నాయని విమర్శించారు. ఎవరెన్ని అడ్డంకులు సృష్టించిన మూసి అభివృద్ధి ప్రక్షాళన ఆగదని అన్నారు. 6 గ్యారంటీలను అమలు చేసి రాష్ట్రంలో ఉన్న నిరుపేదల జీవితాల్లో వెలుగు నింపుతారని ఈ సందర్భంగా తెలిపారు. రాబోయే రోజుల్లో రాష్ట్రంలో జరిగే ఏ స్థానిక సంస్థల ఎన్నికల్లోనైనా కాంగ్రెస్ పార్టీ విజయ దుందుభి మ్రోగిస్తుందన్నారు. ప్రజలు ప్రతిపక్షాల దురుద్దేశ పూరిత విమర్శలకు ఆకర్షితులై వారి మాటలు నమ్మితే నష్టపోతారన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గంలో సైతం కాంగ్రెస్ ప్రభుత్వం పలు ప్రజా సంక్షేమ పథకాలు అమలు చేస్తూ ప్రజల సంక్షేమాన్ని కృషి చేస్తుందన్నారు. కార్పొరేషన్ చైర్మన్ కాల్వ సుజాత మాట్లాడుతూ మహిళా సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సుఖ సంతోషాలతో ఉన్నారని అన్నారు. ఇప్పటికే మహిళలు ఉచితంగా బస్సు ప్రయాణంతోపాటు పలు సంక్షేమ పథకాలు అమలవుతున్నాయని తెలిపారు. కార్యక్రమంలో టిపిసిసి అధికార ప్రతినిధి సత్యం శ్రీరంగం, బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, డివిజన్ అధ్యక్షులు తమ్మినేని ప్రవీణ్ కుమార్, కృష్ణా రాజ్ పుత్, ఫణీంద్ర కుమార్, సంజీవరావు, మేకల మైకల్, పొడుగు అప్పారావు, సంధ్య, రేష్మ, జోజమ్మ, 114 డివిజన్ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ రంగస్వామి, శివ చౌదరి, కొప్పిశెట్టి దినేష్, గంధం రాజు, బుచ్చి మల్లి, బాల్నగర్ డివిజన్ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ సోను, శ్రీధర్ చారి, రాజు ముదిరాజ్, గిరి నాయుడు, మరియు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## మారుమూల గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీకి సాధ్యం

**జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యకర్త ఈ వెంకటేశం**



**మోమిన్ పేట డిసెంబర్ 7 (జనం సాక్షి)**
మారుమూల గ్రామా లను అభివృద్ధి పరచి షష్యా శ్యామలంగా తీర్చిదిద్ది గ్రామాలను ఆదర్శ గ్రామాలుగా తయారు చేయడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం అని జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఈ వెంకటేశం పేర్కొన్నారు శనివారం మండలంలోని మోరంగపల్లి గ్రామంలో శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కృషితో నూతనంగా నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రానికి నీటి సరఫరా కోసం దుర్గమ్మ దేవాలయం వద్ద రెండు లక్షల రూపాయలతో బోరు పైప్ లైన్ పనులను ఆయన ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది పాలనలోని అనేక సంక్షేమ పథకాలు అమలు చేసిందని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఒగ్గు మల్లయ్య యాదవ్ గ్రామస్తులు భూపతి రెడ్డి మాణిక్ రెడ్డి గణేష్ తదితరులు పాల్గొన్నారు

## ముఖ్యమంత్రిని కలిసిన తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ నూతన కమిటీ

**హయత్ నగర్, డిసెంబర్ 7 (జనం సాక్షి)**

తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఎన్నికైన సందర్భంగా ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ని వారి నివాసంలో జక్కిడి శివ చరణ్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. ముఖ్యమంత్రి ఆశీస్సులు తీసుకొని పలు జిల్లాల నుండి గెలుపొందిన అభ్యర్థుల ను, రాష్ట్ర నూతన కమిటీని ముఖ్యమంత్రి కి పరిచయం చేశారు. యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో అత్యధిక ఓట్ల మెజారిటీని నమోదు చేసుకున్న జక్కిడి శివ చరణ్ రెడ్డి ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందించి శాలువాతో సన్మానించారు.

తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సారథ్యంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడి సంవత్సరకాలం పూర్తయిన సందర్భంగా, ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా



చేపడుతున్న సంక్షేమ అభివృద్ధి, ఆరు గ్యారెంటీ హామీల అమలుపై, జక్కిడి శివ చరణ్ రెడ్డి ప్రచురించిన ప్రజా పాలన పుస్తకాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు.

## అల్వాల్‌లో వెలమల ర్యాలీ: షాద్‌నగర్ ఎమ్మెల్యేపై చర్యల డిమాండ్

**అల్వాల్ డిసెంబర్ 7(జనం సాక్షి):**

అల్వాల్ వెలమ సంఘం నాయకులు షాద్‌నగర్ ఎమ్మెల్యేపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కులం పేరుతో వెలమల మనోభావాలను కించపరిచే విధంగా వ్యాఖ్యలు చేశారని ఆరోపిస్తూ అల్వాల్ బతుకమ్మ పార్క్ నుండి పోలీస్‌స్టేషన్ వరకు ర్యాలీగా వచ్చారు. అల్వాల్ పోలీస్‌స్టేషన్ వద్ద సీఐకి లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేసిన వెలమ సంఘం నేతలు, ఎమ్మెల్యేపై వెంటనే చర్యలు తీసుకుని అరెస్ట్ చేయాలని కోరారు. ఒక కులాన్ని కించపరిచే వ్యాఖ్యలు చేయడం సమాజానికి హానికరమని, అతనిపై తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారఈ సందర్భంగా ఆల్ ఇండియా వెలమ సంఘం ఉపాధ్యక్షులు తాండ్ర శ్రీనివాస్ రావు మాట్లాడుతూ, మనోభావాలను కించపరిచేలా మాట్లాడిన ఎమ్మెల్యేపై చర్యలు




తీసుకునే వరకు మా నిరసనలు కొనసాగుతాయి అని హెచ్చరించారు. కార్యక్రమంలో ఈసీ సభ్యులు అల్లాడి రాజేందర్ రావు, సందీప్ రావు, సంజీవ్ రావు, అల్వాల్ నాయకులు వికాస్ రావు, బాపురావు, పూర్ణ చందర్ రావు, విష్ణు రావు, ఆనంద్ రావు, రాకేష్ రావు పాల్గొన్నారు.

### సిఎం సహాయ నిధి పేదలకు వరం

**కొడంగల్ ,డిసెంబర్ 07(జనం సాక్షి) :**

కొడంగల్ మున్సిపాలిటీ గాంధీనగర్ కు చెందిన ఎం.వెంకటేష్ కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహాయ నిధి నుండి వచ్చిన చెక్‌ను కాంగ్రెస్ పార్టీ నాయకులు అందజేశారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ సీఎం సహాయనిది పెద ప్రజలు వరంలాటింది అని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి అన్నారు. అందజేసిన వారిలో మండల ప్రచార కార్యదర్శి సోమశేఖర్, టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ దాము,కాంగ్రెస్ సీనియర్ నాయకులు దస్తప్ప,అశోక్ ,శ్రీనివాస్ ఉన్నారు.



## శివాజీ మహారాజ్ విగ్రహ ప్రతిష్టాపనకు రూ.1లక్ష 11వేల విరాళం.

**తాండూరు డిసెంబర్ 7(జనంసాక్షి)**

తాండూరు మండలం మల్కాపూర్ గ్రామంలో స్థాపిస్తున్న ఛత్రపతి శివాజీ మహరాజ్ విగ్రహ ప్రతిష్టాపన కొరకై శనివారం ఛత్రపతి శివాజీ యువజన సంఘం నాయకులు తాండూర్ మండల బీఆర్ఎస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షుడు ఆర్సీ గౌడ్‌ని కలిశారు. శివాజీ మహారాజ్ విగ్రహ ప్రతిష్టాపన కొరకై ఆర్సీ గౌడ్ 1,11,000/- అందజేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ బీ.సీ సెల్ అధ్యక్షుడు ఆర్సీ గౌడ్ మాట్లాడుతూ శివాజీ మహారాజ్ వీరత్వాన్ని గుర్తు చేశారు. ఆయన చూపిన మార్గంలో నడుచుకుందామని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో ఛత్రపతి శివాజీ యువజన సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గురుకులల సందర్శనను అడ్డుకోవడం దారుణం

### బిఆర్ఎస్ పార్టీ మంచాల యూత్ అధ్యక్షులు వనపర్తి బద్రీనాథ్ గుప్త,



**ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 7 (జనం సాక్షి) :** బిఆర్ఎస్ పార్టీ తెలంగాణ రాష్ట కమిటీ పిలుపు మేరకు శనివారం మంచాల మండల కేంద్రం లో ఈ రోజు యూత్ మండల కమిటీ అధ్యక్షులు వనపర్తి బద్రీనాథ్ , నాయకులు నూతనగంటి శేఖర్, యండి జానీపాషలు కస్తూర్బ గాంధీ పాఠశాలను, సందరహించడానికి వెళ్లగా అనుమతి లేదని వారి సిబ్బంది అడ్డుకున్నారు ప్రజా పాలనా లో విద్యార్థిల సమస్యలు తెలుసుకునే హక్కు కూడా లేదా అని వారిని అడ్డుకున్న వారిని ప్రశ్నించారు, ప్రతిపక్షాన్ని చూసి ఎందుకు బయపడుతున్నారో అర్థం కావడం లేదన్నారు అంత సవ్యంగా ఉంటే ఎందుకు బయపడున్నరని ప్రశ్నించారు ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్ మహేందర్ యాదవ్, వీరేష్ , ప్రశాంత్ యాదవ్, పున్నం రాము.,అమర్ రేడ్డి పోలేమోని శ్రీకాంత్. రావుల ప్రవీణ్, శ్రీకాంత్,వినయ్ వినోద్, అశోక్,ప్రసాద్, శివ, శశి, తదితరులు పాల్గొన్నారు

## రిమాండ్‌కు గంజాయి విక్రయదారులు

**కీసర, డిసెంబర్ 07(జనం సాక్షి):** ఉమ్మడి కీసర మండలంలోని భోగారం గ్రామంలో గల హెూలీ మేరీ కాలేజ్,సూచిర్ ఇండియా వెంచర్ దగ్గరలో గంజాయి అమ్ముతున్న సమీర్ కుమార్ సిన్హా, ఆకుల కిశోర్ లను పట్టుకున్న పోలీసులు. వారి వద్ద నుండి ఒక కేజి 90 గ్రాముల గంజాయి మూడు ద్విచక్ర వాహనాలు మరియు సెల్ ఫోన్ లు స్వాదీన పరచుకొన్న కీసర పోలీసులు కేసు నమోదు చేసి రిమాండ్ కు తరించినట్లు తెలిపారు. కీసర సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటయ్య తెలిపిన వివరాల




ప్రకారం నిందితులు సమీర్ కుమార్ సిన్హా కీసర మండలం చుట్టూ ఉండే ప్రాంతాలకు చెందిన మద్దం సుందర్, బండారి సాయి, కుమార్, అమీర్, వినయ్, అమ్ముల కళ్యాణ్, బాలు, పోగో సేమ్, కొమిరి సాంబ, గుంజా రాజేష్ , వేముల ప్రభు, ముద్దంగల సురేష్ , దండుగుల రాజేష్ , తోకటి పరమేశం లకు నిత్యం గంజాయిని అమ్ముతున్నాడనీ, ఇట్టి కేసులో నిందితులను అరెస్ట్ చేసి జుడీషియరీ రిమాండ్ కు తరలించడం జరిగిందనీ తెలిపారు. గంజాయిని త్రాగిన, అమ్మిన, రవాణా చేసిన మరియు అక్రమంగా నిలువ చేసిన వారిపై చట్ట రీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందనీ కీసర సీఐ వెంకటయ్య హెచ్చరించారు.

## తిరుమల శ్రీవారిని దర్శించుకున్న కల్వకుర్తి ఎమ్మెల్యే కేఎన్ఆర్

**తలకొండపల్లి డిసెంబర్07(జనంసాక్షి):**



తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి శనివారం ఉదయం తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ శ్రీ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ శాంతులతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ప్రజా పాలనలో శ్రీవారి ఆశీర్వాదంతో కల్వకుర్తి నియోజకవర్గ అభివృద్ధి ధ్యేయంగా పనిచేసి రాష్ట్రంలోనే అగ్రగామిక నిలిపేందుకు కృషి చేస్తానని అన్నారు. శ్రీవారి దైవ దర్శనంలో ఎమ్మెల్యే తో పాటు ఆయన సోదరుడు వెంకట రెడ్డి,వెంకటేశ్వర్ రావు,డాక్టర్ హరికాంత్ రెడ్డి,సురేందర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## ప్రజా పాలన విజయోత్సవాల్లో 2కె రన్

**రాజేంద్రనగర్, డిసెంబర్7 (జనం సాక్షి)**



ప్రజా పాలన విజయోత్సవంలో భాగంగా శనివారం రాజేంద్రనగర్ జిహెచ్ఎంసి సర్కిల్లో ఓకే రన్ నిర్వహించారు చార్మినార్ జోనల్ కమిషనర్ వెంకన్న జెండా ఊపి ప్రారంభించారు. రాజేంద్రనగర్ సర్కిల్ ఉప కమిషనర్ రవికుమార్ ఆధ్వర్యంలో బుద్వేల్ నుంచి డైరీ ఫార్మ్ చౌరస్తా వరకు 2కె రన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యువతీ యువకులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈ మహేశ్వర్, ఈఈ నరేందర్, ఏఎంఓహెచ్ రజనీకాంత్, జోనల్ స్పోర్ట్స్ ఇన్‌స్పెక్టర్ రవూఫ్ టీమ్, శానిటేషన్ టీమ్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి

**చంపాపేట్ డిసెంబర్ 7 (జనం సాక్షి)**



యువత సమాజంలో చదువుతోపాటు క్రీడలో రాణించాలని రంగారెడ్డి జిల్లా కమిటీ సంఘం చైర్మన్ కరుణాకర్ రెడ్డి అన్నారు. శనివారం రంగారెడ్డి జిల్లా మహిళా కమిటీ జట్టుకు కిట్లు ప్రధానం చేసి కబడ్డీ ఇండోర్ స్టేడియం లో ప్రారంభించారు ఈ కార్యక్రమంలో సరూర్నగర్ ఇండోర్ స్టేడియంలో జరిగిన కార్యక్రమంలో కబడ్డీ సంఘం అధ్యక్షులు ఎం రవికుమార్ కార్యదర్శి సుధాకర్ రెడ్డి ఈ రాజు ఎగ్జిక్యూటివ్ మెంబర్ గోపాల్ ముదిరాజ్ యమ భాష కురుమ పల్లె శ్రీనివాస్ రెడ్డి చైతన్య క్లోజ్ చంద్రమోహన్ గౌడ్ లింగం గౌడ్ క్రీడాకారిణి క్రీడాకారులు పాల్గొన్నారు. మహిళ జట్ల ఈనెల 7 నుండి పదవ తారీకు వరకు ఎల్బీ స్టేడియం హైదరాబాదులో జరిగే రాష్ట్రస్థాయిలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో స్థానికులు నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్దలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## మాజీ మంత్రిని కలిసిన బీఆర్ఎస్ నాయకులు

**రాజేంద్రనగర్,డిసెంబర్7(జనంసాక్షి)**



మణికొండ మున్సిపాలిటీ చెందిన బీఆర్ఎస్ నాయకులు భారాస సీనియర్ నాయకులు మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావును మర్యాదపూర్వకంగా కలిశారు. శనివారం కోకాపేటలోని ఆయన నివాసంలో, సీనియర్ నాయకులు మల్యాద్రి నాయుడు, కౌన్సిలర్ ఆలస్యం నవీన్ కుమార్, మైనార్టీ నాయకులు షేక్ ఆరిఫ్ లు కలిసి పుష్పగుచ్ఛం అందించి శాలువాతో ఘనంగా సన్మానించారు.

### ఎమ్మెల్సీ కవితను కలిసిన భారత్ జాగృతి నాయకులు ఎండి ముస్తఫా

**రంగారెడ్డి జిల్లా ప్రతినిథి డిసెంబర్ 07 (జనంసాక్షి):**



భారత జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను రంగారెడ్డి జిల్లా జాగృతి నాయకులు ఎండి ముస్తఫా మర్వాదపూర్వకంగా కలిశారు. శనివారం హైదరాబాద్‌లోని తన నివాసంలో కవితను కలిసి పుష్పగుచ్ఛాలు అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతు జాగృతి ఆధ్వర్యంలో మరిన్ని కార్యక్రమాలను తీసుకొని విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ మరియు విద్యార్థులకు స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లను ఏర్పాటు చేసి దీని ద్వారా ఉపాధి కల్పించాలని అన్నారు. రాబోయే రోజుల్లో భారత జాగృతి అవలంబిస్తున్న విధానాలు ప్రజల్లో పట్టి తీసుకువెళ్లి జాగృతి సంస్థను మరింత బలోపేతం చేయడానికి కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో భారత్ జాగృతి జిల్లా నాయకులు బాలాజీ ఉదయ్, గూడెం చెన్నయ్య, బాబు రాజ్ నాయక్, రవీందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పాలనలో బోడుప్పల్ కార్పొరేషన్ అద్భుత ప్రగతిని సాధించింది

- బోడుప్పల్ కార్పొరేషన్ అభివృద్ధే మా ధ్యేయం
- అన్ని వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం : మేయర్ అజయ్ యాదవ్





**బోడుప్పల్,డిసెంబర్ 7 (జనంసాక్షి) :** కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ అద్భుత ప్రగతిని సాధించిందని మేయర్ తోటకూర అజయ్ యాదవ్ స్పష్టం చేశారు. ఆయన శనివారం బోడుప్పల్లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ప్రజాపాలన విజయోత్సవాలను పురస్కరించుకుని కార్పొరేటర్లు, పార్టీ సీనియర్ నేతలతో కలసి ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో బోడుప్పల్ కార్పొరేషన్ అభివృద్ధికి సంబందించిన వివరాలను వెల్లడించారు. గత పాలకుల హయాంలో కార్పొరేషన్ కు ఒక్కరూపాయి కూడా నిధులు మంజూరు చేయించలేదని స్పష్టంచె శారు. గతపాలకులు నాలుగున్నరేళ్లలో చేయలేని పనులను కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత బోడుప్పల్ కార్పొరేషన్ కు తమపార్టీ ఇన ఛార్జీ తోటకూర వజ్రేశ్ యాదవ్ ప్రత్యేక చొరవ తీసుకుని ప్రభుత్వం నుంచి సుమారు కోటి 30 లక్షల రూపాయల నిధులను మంజూరు చె యించారన్నారు. తాను మేయర్గా బాధ్యతలను స్వీకరించిన అనంతరం రెండుసార్లు నిర్వహించిన పాలకమండలి సమావేశాలలో బోడుప్పల్ కార్పొరేషన్ అభివృద్ధికి సుమారు 30 నుంచి 35 కోట్ల రూపాయల విలువైన అభివృద్ధిపనులకు తీర్మానాలు చేశామన్నారు. ప్రధానంగా లింక్ రోడ్లు, మేజర్ డ్రైనేజీల అభివృద్ధికి ప్రత్యేక కృషి చేస్తున్నామని తెలిపారు. జిల్లా ఇన్ఛార్జీ మంత్రి శ్రీధర్ బాబు, పార్టీ ఇన్ఛార్టీ తోటకూర వజ్రేశ్ యాదవ్ ల సహకారంతో బోడుప్పల్ అభివృద్ధికి ప్రత్యేక నిధులను మంజూరు చేయిస్తున్నామని పేర్కొన్నారు. అదేవిధంగా బోడుప్పల్ కార్పొరేషన్ పరిధిలోని అల్మాస్ కుంట, సుద్దకుంట, రాచెరువును అభివృద్ధిచేసేందుకు సియం రేవంత్రెడ్డి, ఇన్ఛార్జీ మంత్రి శ్రీధరాబాబుల ప్రత్యేక చొరవతో హెచ్ఎండిఏ నిధులనుంచి సుమారు 14 నుంచి 15 కోట్ల రూపాయల నిధులను మంజూరు చేయించామని. వీటికి సాంకేతిక అనుమతులతో పాటు టెండర్ల ప్రక్రియకూడా పూర్తి అయిందని, త్వరలో పనులు ప్రారంభమవుతాయని మేయర్ అజయ్ యాదవ్ వివరించారు. పార్కుల అభివృద్ధికోసం హెచ్ఎండీఏ అధికారులు ఇటీవల బోడుప్పల్లో పర్యటించి అందుకు అవసరమైన ప్రణాళికలను సిద్ధం చేశారన్నారు. సుమారు నాలుగు నుంచి అయిదు కోట్ల రూపాయల నిధులను మంజూరు చెయించామన్నారు. బోడుప్పల్ కార్పొరేషన్ను కలిపే ప్రధాన రహదారులను అభివృద్ధిచేసేందుకు ప్రత్యేక శ్రద్ధతీసుకుంటున్నామని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్లను రానున్న పదిరోజుల్లో మంజూరు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని, డివిజన్ల వారీగా ఏర్పాటు చేసిన కమిటీల ద్వారా లబ్దిదారుల ఎంపిక చేసి అందరికి న్యాయం చేస్తామని మేయర్జయ్యాదవ్ స్పష్టం చేశారు. తమ పాలకమండలిపదవీ కాలం ముగిసినా కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నందున మరిన్ని అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలందరికి చేరేలా తమవంతు కృషి చేస్తామన్నారు. కార్పొరేషన్ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ సియం రేవంత్రెడ్డి, ఇన్ఛార్జీ మంత్రి శ్రీధర్ బాబు. నియోజకవర్గ ఇన్ ఛార్జీ తోటకూర వజ్రేశ్ యాదవ్ల స్ఫూర్తితో బోడుప్పల్ కార్పొరేషన్కు ప్రత్యేక నిధులు మంజూరు చేయించుకుని అభివృద్ధిలో ముందుకు పోతున్నామని మేయర్ వెల్లడించారు. కార్పొరేషన్ పాలకమండలికి తక్కువ సమయం ఉన్నా బోడుప్పల్ కార్పొరేషన్ను మరింత అభివృద్ధి చేసేందుకు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం మరో నాలుగేళ్ల పాటు ఉంటుందని మేయర్ అజయ్ వెల్లడించారు. వచ్చే నాలుగేళ్లలో అందరి సహకారంతో కార్పొరేషన్ను అభివృద్ధిలో అగ్రగామిగా నిలిపేందుకు అహర్నిశలు శ్రమిస్తామన్నారు. అనంతరం దుప్పల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోగుల నర్సింహారెడ్డి మాట్లాడుతూ..బీఆర్ఎస్ పార్టీ పాలనలో బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్లో నిధులులేక కేవలం పన్నుల ద్వారా వచ్చిన నిధులతోనే అభివృద్ధిపనులు చేపట్టేవారన్నారు. గత పాలకులు ఏనాడు ప్రభుత్వం నుంచి నిధులు మంజూరు చేయించలె దన్నారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన బోడుప్పల్ కార్పొరేషన్ కు ప్రత్యేకంగా నిధులు మంజూరు చేయించుకుని పలు అభివృద్ధిపనులను చేపడుతున్నామన్నారు. మేయర్గా అజయ్ యాదవ్ బాధ్యతలను స్వీకరించిన తర్వాత కార్పొరేషన్లో అస్తవ్యస్తంగా ఉన్న పాలనను గాడిలో పెట్టి కేవలం బోడుప్పల్ కార్పొరేషన్ అభివృద్దే ధ్యేయంగా పని చేస్తున్నామని వెల్లడించారు. ఇప్పటికే సుమారు సుమారు ఇరవై కోట్ల రూపాయల విలువైన అభివృద్ధిపనులను పూర్తి చేయగలిగామన్నారు. ఈ సమావేశంలో కార్పొరేటర్లు కొత్త చందర్ గౌడ్, చీరాల నర్సింహ, బొమ్మకు కల్యాణ్ కుమార్,రాసాల వెంకటేశ్ యాదవ్. భూక్య సుమన్ నాయక్, కో ఆప్షన్ మెంబర్ రంగా బ్రహ్మన్న గౌడ్, సీనియర్ నాయకులు కొత్త కిశోర్ గౌడ్, పకీర్ " వారినాథ్ రెడ్డి, జక్కల రాములు, కొత్త ప్రభాకర్ గౌడ్, జన్న రాజు, విశ్వం గుప్తా,రాపోలు ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు..



## సమస్యల పరిష్కారానికి కృషి సబ్ కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్

**బషీరాబాద్,డిసెంబర్ 07 (జనం సాక్షి)** బషీరాబాద్ మండల పరిధిలోని ప్రజాల సమస్యలు అధికారుల ధృష్టికి వస్తే వెంటనే పరిష్కరించాలని తాండూరు సబ్ కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్ తహసీల్దార్ వై.వెంకటేష్ తో అన్నారు. ఈ సందర్భంలో తహసీల్దార్ కార్యాలయంలో రికార్డులను పరిశీలించారు. ఎంపీడీఓ కార్యాలయంలో కుటుంబ సర్వే డేటా ఎంట్రీ ప్రక్రియను, జెడ్పీహెచ్ఎస్ బాలుర పాఠశాలలో సందర్శించారు. కోర్వి చేడ్ ఘని గ్రామ పంచాయతీలో నిధులు వేరే గ్రామ పంచాయతీకి వెళుతున్నాయని మాజీ సర్పంచ్ హన్మంతు తెలిపారు. ఈ విషయం పై దృష్టి సారించి పరిష్కరించేలా చూస్తామని సబ్ కలెక్టర్ హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్,ఇన్చార్జి ఎంపీఓ జయకార్,తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్ సేవాదళ్ నియోజకవర్గ ఉపాధ్యక్షులుగా అజయ్ కుమార్



**ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 7(జనం సాక్షి)** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ ఇబ్రహింపట్నం నియోజకవర్గ ఉపాధ్యక్షులుగా అజయ్ కుమార్ యాదవ్ నియమితుల య్యారు. ఈ సందర్భగా ఇబ్రహింపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగా రెడ్డి చేతుల మీదుగా నియామక పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ వెన్నుముక అయినటువంటి ఫ్రంటల్ ఆర్గనైజేషన్ కాంగ్రెస్ సేవాదళ్. కాంగ్రెస్ పార్టీ కోసం , పార్టి అభివృద్ధి కోసం అహర్నిశలు పని చేస్తాను అని తెలిపారు. ఈ కార్యక్రమం లో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మంఖల దాసు సేవాదళ్ జిల్లా మాజీ అధ్యక్షులు లిక్కి వెంకట్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ నియోజకవర్గ అధ్యక్షులు శ్యామ్ సుందర్ , ఆనంద్, లింగం, శ్రీధర్ పాల్గొన్నారు.

## చరణ్ రెడ్డిని శాలువాతో సత్కరించిన సిఎం రేవంత్ రెడ్డి



**ఎల్బి నగర్ డిసెంబర్ 7(జనం సాక్షి) :** ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసారు ముఖ్యమంత్రి ఆశీస్సులు తీసుకొని పలు జిల్లాల నుండి గెలుపొందిన అభ్యర్థులను, రాష్ట్ర నూతన కమిటీని ముఖ్యమంత్రికి జక్కిడి శివచరణ్ రెడ్డి పరిచయం చేశారు. యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో అత్యధిక ఓట్ల మెజారీటిని నమోదు చేసుకున్న జక్కిడి శివ చరణ్ రెడ్డిని సిఎం అభినందించి శాలువాతో సన్మానించారు. సిఎం ఎనుముల రేవంత్ రెడ్డి సారథ్యంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడి సంవత్సరకాలం పూర్తయిన సందర్భంగా..ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సంక్షేమ అభివృద్ధి, మరియు ఆరు గ్యారెంటీ హామీల అమలుపై, జక్కిడి శివ చరణ్ రెడ్డి ప్రచురించిన ప్రజా పాలన పుస్తకాన్ని సిఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది.

## కౌకూర్‌లో టీమ్ సాయి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహణ



**అల్వాల్ , డిసెంబర్ 7(జనం సాక్షి):** భారతీయ జనతా పార్టీ యువ విభాగం బీజేవైఎం జాతీయ కోశాధికారి, అస్సాం ఇంచార్జి, టీమ్ సాయి వ్యవస్థాపక సభ్యులు శ్రీ పీఎం సాయి ప్రసాద్ నేతృత్వంలో ఈ రోజు మచ్చ బొల్లారం డివిజన్‌లోని కౌకూర్ బస్టాప్ వద్ద ప్రత్యేక వైద్య బృందంతో ఉచిత వైద్య శిబిరం నిర్వహించబడింది. శిబిరంలో స్థానికులు పెద్ద సంఖ్యలో హాజరై తమ ఆరోగ్య సమస్యలకు పరిష్కారాలను పొందారు. వైద్య బృందం సత్వర వైద్య సేవలతో పాటు అవసరమైన సూచనలు, మందులు అందించింది. ఆయుష్మాన్ మల్కాజిగిరి పేరుతో టీమ్ సాయి ఇప్పటికే పలు ప్రాంతాల్లో ఆరోగ్య సేవలను అందించడంతో ప్రసిద్ధి చెందింది. ఇది వారిచే నిర్వహించబడిన ఏడవ వైద్య శిబిరం. గతంలో నిర్వహించిన శిబిరాలు మౌలాలి, మచ్చ బొల్లారం, వజ్ర వెంకీ కమ్యూనిటీ హాలు, వడ్డేటి యాదవ సంఘం కమిటీ హాలు, యాప్రాల్ బండ బస్తీ, వెంకటాపురం డివిజన్, మల్కాజిగిరి వంటి ప్రాంతాల్లో విజయవంతంగా పూర్తయ్యాయి. ఈ శిబిరానికి బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీ తరుణ్ రెడ్డి గారు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయనతో పాటు సీనియర్ నాయకులు డి. వెంకటేష్, పద్మిని, అజిత్ సాయి, ప్రకాష్ చౌదరి, మల్లికార్జున్ యాదవ్, ఆంథోని రవి కిరణ్, డా. సత్యనారాయణ బాబు, పక్కా శివ, అవినాష్, సుజాత రజనీకాంత్, సుదర్శన్, ప్రదీప్, నిఖిల్, ఆదిత్య, రాజేష్ యాదవ్, రమేష్ యశ్వంత్, శాస్త్రి తదితరులు పాల్గొన్నారు.

శ్రీ పీఎం సాయి ప్రసాద్ మాట్లాడుతూ, ఈ సేవా కార్యక్రమాలు భవిష్యత్తులో మరింత విస్తరించబడి ఎక్కువ ప్రాంతాలను చేరుకుంటాయని తెలిపారు. ఆరోగ్యంపై అవగాహన పెంపొందించడం, వైద్య సేవలు అందుబాటులోకి తేవడం టీమ్ సాయి లక్ష్యమని పేర్కొన్నారు.

## వెంకటేశ్వర కాలనీలో సొంత వ్యయంతో అభివృద్ధి పనులు



**రాజేంద్రనగర్,డిసెంబర్7(జనం సాక్షి)** వెంకటేశ్వర కాలనీ అన్ని విధాల అభివృద్ధి చెందేలా కృషి చేస్తున్నామని వెంకటేశ్వర కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు బొమ్ము ఉపేంద్ర నాథ్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం కాలనీ పర్యావరణ పరిరక్షణ లో భాగంగా పచ్చదనం పెంపొందించడం కోసం వెంకటేశ్వర కాలనీ 60 అడుగుల రోడ్డు పై నిర్మించిన డివైడర్ వద్ద తన సొంత వ్యయంతో రోడ్డు పనులు, మొక్కల కోసం ఏర్పాటు కై డివైడర్ ఆర్చ్‌పై స్థానిక కౌన్సిలర్ పద్మారావు, మహమ్మద్ అరిప్ లతో కలిసి మొక్కలు నాటి తీర్చిదిద్దారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరంతరం అభివృద్ధి చెందుతున్న వెంకటేశ్వర కాలనీలో మౌలిక వసతుల అభివృద్ధి కోసం మున్సిపల్ అధికారులకు పలుమార్లు విన్నవించిన అభివృద్ధి పనులు జరగకపోవడంతో సొంత వ్యయంతో రోడ్డు అభివృద్ధి పనులతో పాటు మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభాకర్ రావు, అఖీల్ షైక్, సందీప్ రాజా రెడ్డి, జస్వంత్, శేషు ,విశ్వనాథ్, జగదీష్, సుజాత, రూపా, విజయలక్ష్మి, రాధికా, లావణ్య, శ్యామల, స్వప్న, మహమూద్‌ఉన్నీస బేగమ్, సమీరా బేగం వాలీ ఓక్ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ

**చౌడాపూర్. మండలం డిసెంబర్07( జనం సాక్షి):**
ఈరోజు చౌడపూర్ మండల కేంద్రం నుండి బిజెపి పార్టీ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు మారుతి కిరణ్ భూనేటి, చౌడపూర్ మండల బిజెపి పార్టీ అధ్యక్షులు బందయ్య ఆధ్వర్యంలో పరిగి వరకు బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ మారుతి కిరణ్ భూనేటి ప్రభుత్వం ఏర్పాటు అయ్యి సంవత్సరం పూర్తయిన 6 గ్యారంటీలు 66 హామీలు 420 వాగ్దానాలు నెరవేర్చడం పూర్తిగా వైఫల్యం చెందిందని అన్ని మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిందని విమర్శించారు. నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి, మహిళలకు 2500 రూపాయలు అదనంగా, రైతులకు 15 వేల పెట్టుబడి సాయం ఇస్తానని పేద ప్రజలకు మొండి చేయి చూపించిందని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో చౌడపూర్ మండల బిజెపి పార్టీ అధ్యక్షులు బందయ్య, ఎస్సీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు, మండల ప్రధాన కార్యదర్శిలు. రాజశేఖర్, రామాంజనేయులు, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షుడు. వెంకటేశం, ఎస్సీ మోర్చా



మండల అధ్యక్షులు రమేష్, సీనియర్ నాయకులు జనార్ధన్, అశోక్,రామచంద్రయ్య,కృష్ణ, శివకుమార్,నర్సింలు, పాండురంగ, రమేష్ నవీన్, బ్రహ్మం,చెన్నయ్య,గోపాల్, సామి, భూత్ అధ్యక్షులు నర్సింలు, సంతోష్,శరత్, రవి,చెన్నప్ప,శ్రీనివాసులు, బైక్ ర్యాలీ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## సైబర్ నేరాలతో అవగాహన కలిగి ఉండాలి: సిఐ సందీప్ కుమార్

**మల్కాజిగిరి, డిసెంబర్ 7 (జనంసాక్షి) :**
సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని నేరేడ్ మెట్ సిఐ సందీప్ కుమార్ పేర్కొన్నారు.నేరేడ్ మెట్ పోలీస్ స్టేషన్ పరిధిలో సైబర్ మోసాలకు గురి అయిన 47 మంది బాధితులకు సంబంధించిన సుమారు 3,60,000 వేల రూపాయలను రికవరీ చేసి బాధితులకు అందజేశామని సీఐ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సైబర్ బాధితులు మోసానికి గురైన అతి తక్కువ కాలంలో సైబర్ పోర్టల్ లో నమోదు చేయడం వలన వెంటనే లీగల్ ప్రాసెస్, ప్రత్యేక టెక్నాలజీ ద్వారా సొమ్మును గుర్తించి కోర్టు ద్వారా వారికి తిరిగి ఎకౌంట్ కు రిఫండ్ అయ్యే విధంగా ప్రాసెస్ చేయడం జరిగిందని తెలిపారు. దానికి సంబంధించి న ఆర్డర్స్ పత్రాలను పోలీస్ స్టేషన్ లో మోసపోయిన వారిని పిలిపించి ఇవ్వడం జరిగిందని అన్నారు. సైబర్ మోసాలకు గురైన బాధితులు తమ డబ్బులు రికవరీ అయినందుకు పోలీసులకు కృతజ్ఞతలు



తెలిపారు. సైబర్ నేరాల పట్ల ప్రజలందరూ అవగాహన కలిగి ఉండాలని ఒకవేళ సైబర్ నేరానికి గురి అయినట్లయితే వెంటనే సైబర్ పోర్టల్ కి గాని లేదా 1930 నెంబర్ కి కాల్ చేసి ఫిర్యాదు నమోదు చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్ ఐ రమేష్, సైదులు, సైబర్ క్రైమ్ హెడ్ కానిస్టేబుల్ కాంతయ్య,నాగ లత, కోర్ట్ కానిస్టేబుల్ గౌతమ్ పాల్గొన్నారు.



## ఉచిత వైద్య శిబిరంకు అనూహ్య స్పందన

**శామీర్ పేట్ (జనంసాక్షి ):** లాల్ గడి మలక్ పేట్ గ్రామ పంచాయతీ ఆఫీస్ వద్ద మెడిసిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో బీపీ, షుగర్ పరీక్షలు, కంటి పరీక్షలతో పాటు,చెవి, ముక్కు,గొంతు,వరిబీజము, బీజకుట్టు, గడ్డలు, కనతులు, థైరాయిడ్ గడ్డలు,గర్భ సంచికి సంబంధించిన సమస్యలు, కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు, చర్మ సమస్యలు, మోకాళ్ళ నొప్పులు, నడుము నొప్పులు, ఊపిరితిత్తుల సమస్యలు చూసి మందులు ఉచితంగా పంపిణీ చేశారు . ఈ వైద్య శిబిరంలో 133 మందికి షుగర్, బీపీ, టెస్టులు నిర్వహించి ఆపరేషన్, పరీక్షలు అవసరము ఉన్న 52 మందిని రెఫర్ చేశారు. వీరిని మెడిసిటీ హాస్పిటల్‌కు తరలించి ఉచిత ఆపరేషన్లు, పరీక్షలు చేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ వైద్య శిభిర కార్యక్రమంలో డాక్టర్లు మేఘన, భార్గవ్, కళంజలి మార్కెటింగ్ ఇంచార్జి కుమారస్వామి, శేఖర్ బాబు,రాకేష్ సాయి సుకేష్ ,లక్ష్మి కళలు పాల్గొన్నారు

## వార్డు అభివృద్ధికి నిధులు మంజూరు చేయండి

- సమస్యల సుడిగుండం నుండి ప్రజలను కాపాడండి
- 20 వార్డు కౌన్సిలర్ సంగీత అజయ్ సింగ్ ఠాకూర్

**తాండూరు డిసెంబర్ 7(జనం సాక్షి)** 20 వార్డు అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని కౌన్సిలర్ సంగీత అజయ్ సింగ్ ఠాకూర్ పేర్కొన్నారు.గత ఏ జెండాలో ఆగస్టు నెలలో కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. మరియు ఏ జెండాలో 17వ అంశమైన 50 లక్షల నిధులు కొన్ని అత్యవసర పనులకని ఏర్పాటు చేశారు. కానీ ఇప్పటివరకు మరి ఎలాంటి పనులు 50 లక్షల నుంచి పెట్టడం జరగలేదన్నారు. ఎన్నోసార్లు వార్డు సమస్యలపై స్పందించి నిధులు మంజూరు చేయాలని కోరినప్పటికిని ఎలాంటి ఫలితం లేదని




తెలిపారు. రిటర్న్ లో ఒక రిప్రెజెంటేషన్ ఇస్తూ మా వార్డ్ లో నీళ్ల బోర్లు, మురికి కాలువలు, రోడ్లు ఇలా అభివృద్ధి పనులు మిగిలి ఉన్నాయని వాటికి నిధులు కేటాయించి వార్డు ప్రజల కష్టాలను తీర్చాలని కోరారు.అదేవిధంగాఎమ్మెల్యే కూడా తక్షణమే ఈ ఫండ్స్ ను రిలీజ్ చేయించి వార్డ్ అభివృద్ధికి దోహద పడాలని విజ్ఞప్తి చేశారు..



## ప్రజా వ్యతిరేక విధానాల అవలంబిస్తున్న కాంగ్రెస్

**కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి**

**ఎల్బీనగర్, డిసెంబర్ 7 (జనం సాక్షి )**
ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న కాంగ్రెస్ పార్టీని ఎక్కడికి అక్కడ నిలదీయాలని కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి అన్నారు కాంగ్రెస్ పార్టీ ఏడాది పాలన వైఫల్యాలపై నిర్వహించిన భారీ బహిరంగ సభకు బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి ఆధ్వర్యంలో భారీ బహిరంగ సభకు డివిజన్ పరిధిలోని సీనియర్ నాయకులు కార్యకర్తలు అభిమానులు కాలనీ సంక్షేమ సంఘం సభ్యులుతో కలసి బయలుదేరడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఏడాది పాలన వైఫల్యాలు, నెరవేరని హామీలు, మరచిపోయిన వాగ్దానాలపై ప్రజలను చైతన్యవంతం చేసేందుకు ఈ కార్యక్రమం నిర్వహించామని అన్నారు ఈ కార్యక్రమంలో పార్టీ బి.ఎన్.రెడ్డి నగర్ డివిజన్ అధ్యక్షులు కొంతం నవకిషోర్ రెడ్డి, డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ విష్ణువర్ధన్ రావు, పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొనడం జరిగింది.

## మాకు ఇళ్ళ పట్టాలు కావాలంటూ వినతి

**కీసర, డిసెంబర్ 07(జనం సాక్షి):**
కీసర మండల కేంద్రంలో నిర్మించి న డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను లక్కీ డ్రా ద్వారా గత ప్రభుత్వం పంపిణీ చేయగా, ఇప్పటి వరకు లబ్ధిదారులకు ఇళ్ళ పట్టాలు ఇవ్వలేదని, పట్టాలు లేకపోవడంతో వాటర్ కరెంటు తదితర మౌలిక వసతులు



లేక ఇబ్బంది పడుతున్నామని లబ్ధిదారులు వాపోయారు. విషయం తెలుసుకున్న బిజెపి యువ మోర్చా మేడ్చల్ రూరల్ జిల్లా ఉపాధ్యక్షులు నల్ల వెంకటరెడ్డి లబ్ధిదారులతో కలిసి శనివారం రోజున ఎమ్మార్వో అశోక్ కుమార్ కి వారి సమస్యల పై వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నల్లా వెంకట్ రెడ్డి మీడియా తో మాట్లాడుతూ లబ్ధిదారులకు ఇళ్ళ పట్టాలు లేనందున విద్యుత్ సరఫరా నిలిపివేస్తామని విద్యుత్ అధికారుల హెచ్చరించారని, ఇంటి పట్టాలు ఉంటే విద్యుత్ మీటర్లను బిగించుకోవచ్చని విద్యుత్ అధికారులు తెలిపినట్లు అన్నారు. ఇకనైనా లబ్ధిదారులను దృష్టిలో ఉంచుకుని అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.

## మల్కాజిగిరిలో ప్రజా పాలన విజయోత్సవ సంబరాలు

**మల్కాజిగిరి,డిసెంబర్7(జనంసాక్షి) :**
కాంగ్రెస్ ప్రజా పాలన ఒక సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా మల్కాజిగిరి చౌరస్తాలో మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ఆదేశాల మేరకు బీ బ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్ ఆధ్వర్యంలో విజయోత్సవ సంబరాలు నిర్వహించారు. ఈ



కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టిపిసిసి జనరల్ సెక్రెటరీ, ప్రజా పాలన ఇన్చార్జి ప్రమోద్ కుమార్ హాజరై కేక్ కట్ చేసి స్వీట్లు పంచి పెట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ప్రేమ్ కుమార్, నాయకులు ఏ బ్లాక్ అధ్యక్షుడు అశోక్ రెడ్డి, బీకే శ్రీనివాస్, లక్ష్మీకాంతరెడ్డి, పిట్టల శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు జీడి చరణ్ జిత్ గౌడ్,ఎస్ ఆర్ ప్రసాద్, రాందాస్ సంతోష్ ముదిరాజ్, మోతే సాయికుమార్, బాబు, సత్యనారాయణ, డివిజన్ అధ్యక్షులు వినోద్ యాదవ్, వైనాలా ప్రవీణ్, సానాది శంకర్,సయ్యద్ మబ్బు,ఫరీద్, ఫారూఖ్,ప్రభ,రోజా రమణి, శారదా, సిరిగిరి రాజు,కుమార్, పిట్టల నాగరాజు, రామచందర్, చెన్నారెడ్డి, శ్రీరామ్, ఇస్తారి, బాలరాజు యాదవ్, ఆగమయ్య, ధర్మేష్ యాదవ్ పాల్గొన్నారు.

## ఘనంగా జరిగిన క్రీడా ముగింపు ఉత్సవాలు

**కీసర, డిసెంబర్ 07(జనం సాక్షి):**
హరివల్లభ్ స్వామి, శ్రీ శ్రీ శుక్వల్లభ్ దాస్ స్వామి, పూజ్య విశ్వదర్శన్ స్వామి యొక్క ప్రేరణాత్మక నాయకత్వంలో,డైరెక్టర్ రామచంద్ర మరియు ప్రిన్సిపాల్ కృష్ణ కిశోర్ యొక్క మార్గంలో గురుకుల్



ఒలింపిక్స్ 2024 శనివారం రోజున ఘనంగా ముగించారు. విద్యార్థులు క్రీడల్లో తమ ప్రతిభను మరియు పట్టుదలను గొప్పగా ప్రదర్శించారు. ముగింపు ఉత్సవాల్లో ముఖ్యతితులుగా జిల్లా ఆరోగ్య అధికారి డాక్టర్ టీ. రఘునాథ్ స్వామి పాల్గొని, విజేతలను సత్కరించి, అందరికీ ప్రేరణాత్మక సందేశం ఇచ్చారు. విద్యార్థుల అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలనీ ఆయన కోరారు.

## రాజీవ్ గృహకల్పలో సిపిఐ పార్టీ సభ్యత్వం నమోదు

**అబ్దుల్లాపూర్మెట్, (జనం సాక్షి):**
పేద మధ్య తరగతి ప్రజల పక్షాన అనునిత్యం పోరాటాలు నిర్వహిస్తున్న ప్రజాస్వామ్య, విప్లవ పార్టీ సిపిఐ అని రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల యాదిరెడ్డి అన్నారు. రాజీవ్ గృహ కల్ప లో నెలకొనివున్న సమస్యల




పరిష్కారం కోసం స్థానిక మున్సిపాలిటీ అధికారులు, ప్రజాప్రతినిధులతో మాట్లాడి పరిష్కారం గురించి ఐక్యతగా సిపిఐ ముందుంటుంది అన్నారు. కుల,మతాలకు అతీతంగా భారత సమాజం అభివృద్ధికి కమ్యూనిస్ట్ పార్టీ సభ్యులగా కృషి చేయాలనీ, భారత రాజ్యాంగ రక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతనీ అన్నారు. ఈ కార్యక్రమం లో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, సిపిఐ కౌన్సిలర్ పబ్బతి లక్ష్మణ్, సహాయ కార్యదర్శి అజ్మీర్ హరిసింగ్ నాయక్, శాఖ కార్యదర్శి దౌల రాములు, సహాయకార్యదర్శి యాదయ్య,బాబు,వెంకటేష్, ఉసెన్, వలి, బుజ్జి పాల్గొన్నారు.

## భారీ సంఖ్యలో బహిరంగ సభకు బయలుదేరిన కళ్లెం జీవన్ రెడ్డి

**హయత్ నగర్, డిసెంబర్ 7 (జనం సాక్షి)**
రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాది పాలన వైఫల్యం పై 6 అబద్ధాలు, 66 మోసాల తో సాగుతున్న రాష్ట్ర పాలనను నిరసిస్తూ బిజెపి తలపెట్టిన భారీ బహిరంగ సభకు హయత్



నగర్ డివిజన్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి భారీ సంఖ్యలో బైక్ ర్యాలీతో బయలుదేరారు. ఈ యొక్క బైక్ ర్యాలీలో మల్కాజ్గిరి పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ బండారి భాస్కర్, డివిజన్ అధ్యక్షులు ఉగాది ఎల్లప్ప, భాతీయ జనతా పార్టీ వివిధ మోర్చాలా సభ్యులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# రైతు భరోసాను వెంటనే విడుదల చేయాలి

**తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి పద్మ నరసింహ్మా ముదిరాజ్**

**తలకొండపల్లి డిసెంబర్ 07(జనంసాక్షి):** ప్రస్తుత రబీ సీజన్,కు సంబంధించి రైతులకు ఇవ్వాల్సిన రైతు భరోసా నిధులను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని బీఆర్ఎస్ పార్టీ తలకొండపల్లి మాజీ జడ్పిటిసి పద్మ నరసింహ్మా ముదిరాజ్ డిమాండ్ చేశారు.శనివారం తలకొండపల్లి మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నాయకులతో కలిసి ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ,రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రైతు భరోసా,పై రోజుకో మాట మాట్లాడుతూ రైతులను మభ్యపెడుతున్నారని విమర్శించారు.సంవత్సరానికి ఎకరాకు 15,వేలు ఇస్తామని హామీ ఇచ్చి,అధికారంలోకి వచ్చి సంవత్సర కాలం గడుస్తున్న రైతులకు న్యాయ పైసా చెల్లించలేదని విమర్శించారు.రైతు భరోసా విషయంలో ప్రభుత్వం చూపుతున్న సాకులు,మంత్రులు చేస్తున్న వాక్యాలు,సాంకేతిక కారణాలంటూ ప్రభుత్వం చెబుపుతున్న మాటలన్నీ రైతులను మోసగించేవేనన్నారు.ఇకనైనా ప్రతిపక్ష పార్టీపై



విమర్శలు మాని పంట పెట్టుబడి సాయంగా రైతులకు ఇస్తామన్న రైతు భరోసా నిధులను వెంటనే విడుదల చేయాలని కోరారు.లేనియెడల రైతులతో కలిసి పెద్ద ఎత్తున ప్రభుత్వంపై ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లలిత జ్యోతయ్య,కటికెల పాండు, నర్సింహ, గోవర్ధన్, యాదయ్య, కుమార్, శ్రీను, గణేష్, రాజు, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



## యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు శ్రీధర్‌కు సన్మానం

కేశంపేట్ , డిసెంబర్ 7 ( జనం సాక్షి ) : కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో నియోజకవర్గ ఉపాధ్యక్షులుగా గెలుపొందిన కొత్తపేట గ్రామానికి చెందిన కడ్తాల శ్రీధర్‌ను కొత్తపేట గ్రామ మాజీ సర్పంచ్, మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పట్లూరి జగదీశ్వర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షుడు వట్టెల అంజయ్య, రంగు శంకర్, ఉస్మాన్, నాగిళ్ల యాదగిరి , వట్టెల రవి యాదవ్, రవీందర్ రెడ్డి, నేదునూరు శ్రీను, ఎల్లారెడ్డి, మల్లయ్య, పుట్నాల రాజు, డి. రాజు, డి. గణేష్, సుధాకర్, అల్లే యాదయ్య, సి. అంజయ్య, నరసింహ, జంగయ్య, గాజుల మల్లేష్, కృష్ణ, ఆంజనేయులు పాల్గొన్నారు.



# రౌడీ షీటర్లు సత్ప్రవర్తనతో మేలగాలి ఎస్.ఐ పి.శంకర్

బషీరాబాద్,డిసెంబర్ 07 (జనం సాక్షి) బషీరాబాద్ మండలంలో ఉన్న రౌడీ షీటర్ల ను శనివారం రోజున పోలీస్ స్టేషన్ కు పిలిపించి సత్ప్రవర్తనతో మెలగాలని ఎస్.ఐ పి.శంకర్ తెలిపారు.ఈ సందర్భంలో ఎస్.ఐ మాట్లాడుతూ ఎలాంటి గొడవలకు పాల్పడకుండ పోలీసులకు సహకరించాలని, మంచి మార్గంలో వెళ్లాలని ప్రతి ఒక్కరితో మంచితనంతో మెలగాలని తెలిపారు.



# కొత్తపేటలో ఘనంగా విగ్రహాలు ప్రతిష్టపన

**ఎల్ బి నగర్ డిసెంబర్ 7 (జనం సాక్షి ) :** కొత్తపేట గ్రామ గౌడ కులస్తుల కుల దైవమైన శ్రీశ్రీశ్రీ సురమాంబ సమేత కంఠమహేశ్వర స్వామి నూతనంగా నిర్మించిన దేవాలయం నందు ఈరోజు విగ్రహ ప్రతిష్ట కార్యక్రమములు బ్రహ్మశ్రీ రావిరాల పరమేశ్వర శాస్త్రి ఆచార్యత్వంలో ప్రారంభమయ్యాయి. అందులో భాగంగా ఈరోజు ఉదయం వేద స్వస్తి, బింబశుద్ధి, భూత బలి, యాగశాల ప్రవేశం, విగ్నేశ్వర పూజ, పుణ్యాహవాచనం, పంచగవ్య స్థాపన, యంత్రమార్జనలు, రిత్వికరణ, దీక్షాధారణ, అఖండ స్థాపన తదితర పూజల అనంతరం మంత్రపుష్పము, భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు. నూతనంగా నిర్మించిన దేవాలయం ముందు శ్రీశ్రీశ్రీ సురమాంబ సమేత కంఠ మహేశ్వర స్వామి వాళ్ళతో పాటుగా శ్రీ గణపతి, శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి, నంది వాహనము, బలిపీఠం, శ్రీ వనమైసమ్మ దేవి, శ్రీ రేణుక ఎల్లమ్మ దేవి శిఖర ప్రతిష్టాపన మహోత్సవం కూడా జరుగుతుందని కొత్తపేట గ్రామ పెద్దలు తెలియజేశారు. ప్రారంభమైన విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమాలు డిసెంబర్ 9వ తేదీ సోమవారం వడి బియ్యం మరియు బోనాల సమర్పణతో ముగుస్తుందని తెలియజేశారు. కావున భక్తులందరూ ఈ కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కాగలరని తెలియజేశారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి పథకం పేద ప్రజలకు వరం లాంటిది



**బొంరాస్ పేట, డిసెంబర్ 7 (జనం సాక్షి):** ముఖ్యమంత్రి సహాయనిధి పథకం పేద ప్రజలకు వరం లాంటిదని వికారాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు అంజిల్ రెడ్డి,కోస్గి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వెంకట్ రాములు గౌడ్ అన్నారు. శనివారం మండల పరిధిలోని ఏర్పుమళ్ళ గ్రామానికి చెందిన కమ్మరి రాములకు మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ఉప సర్పంచ్ ఎల్లప్ప గౌడ్, ప్రవీణ్ కుమార్ గౌడ్, రాజశేఖర్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, నాగరాజ్ గౌడ్, సురేష్ గౌడ్, ఈశ్వరయ్య గౌడ్,కుమ్మరి ఆశన్న,నర్సయ్య పాల్గొన్నారు.

## మెట్లకుంటలో యాసంగి పంటకు తైబజార్ ఖరారు



**బొంరాస్ పేట, డిసెంబర్ 7( జనంసాక్షి):** మండల పరిధిలోని మెట్లకుంట గ్రామం పరిధిలోని ఎల్లమ్మ చెరువు కింద ఆయకట్టుకు యాసంగి పంట సాగు చేసేందుకుగాను నీటిని విడుదల చేసేందుకు శనివారం ఆయకట్టు రైతులు తైబజార్ ఖరారు చేశారు. తై బజారు ఖరారు చేయడం ద్వారా 165 ఎకరాల్లో పంట సాగు చేసేందుకు వీలుంటుందని రైతులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ జయకృష్ణ ,మాజీ ఎంపీటీసీ సభ్యులు నరసింహనాయుడు, మాజీ సర్పంచ్ నారాయణ గ్రామస్తులు పాల్గొన్నారు.

# షాద్‌నగర్ ఎమ్మెల్యే క్షమాపణ చెప్పాలి

**ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు**



**కూకట్‌పల్లి, డిసెంబర్ 7:** షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ వెలమ సామాజిక వర్గంపై చేసిన అనుచిత వ్యాఖ్యలను విరమించుకుని బేషరతుగా క్షమాపణ చెప్పాలని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు డిమాండ్ చేశారు. శనివారం కూకట్‌పల్లిలో మాట్లాడు తూ.. ఓ శాసనసభకు ప్రాతినిధ్యం వహిస్తున్న వీరపల్లి శంకర్ వెలమ సామాజిక వర్గంపై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. కాంగ్రెస్ పాలనలో కొన్ని సామాజిక వర్గాలపై కాంగ్రెస్ పార్టీ నేతలు, ఎమ్మెల్యేలు అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని, ఈ వ్యాఖ్యలు చేసిన వారిపై కాంగ్రెస్ పార్టీ కానీ, రాష్ట్ర ప్రభుత్వ పెద్దలు కానీ చర్యలు తీసుకోవడం లేదన్నారు. స్వయంగా సీఎం రేవంత్‌రెడ్డే ఓ సామాజిక వర్గం నేతలను బుల్డోజర్స్‌తో తొక్కిస్తానని, నల్లగొండలో రెడ్డి సామాజిక వర్గంపై కొందరు నేతలు, ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్డు తీర్పు వస్తే.. మాలలతో మాదిగలను తిట్టించడం కాంగ్రెస్ పార్టీ నేతలకు అలవాటుగా మారిందన్నారు. ఎమ్మెల్యే శంకర్ చేసిన వ్యాఖ్యలపై సీఎం రేవంత్‌రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ సమాధానం చెప్పాలన్నారు. ఎమ్మెల్యే చేసిన వ్యాఖ్యలు ఆయన వ్యక్తిగతమా? కాంగ్రెస్ పార్టీ వైఖరా? అనేది ప్రకటించాలన్నారు. మాజీ సీఎం కేసీఆర్ చేసిన పోరాటం వల్లే.. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం వచ్చిందన్న విషయం మర్చిపోవద్దన్నారు.

తాను కూకట్‌పల్లిలో అన్ని సామాజిక వర్గాలు, మతాలు, ప్రాంతాల వారు అదరించడం వల్లే మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచానని, అందరినీ గౌరవించాల్సిన బాధ్యత ఎమ్మెల్యేపై ఉంటుందన్నారు. కాంగ్రెస్ పార్టీలో ఉన్న వెలమ సామాజిక వర్గం ఎమ్మెల్యేలు కూడా ఈ వ్యాఖ్యపై పోరాడాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే శంకర్ బేషరతుగా మాటలను వెనక్కి తీసుకుని క్షమాపణ చెప్పాలని, లేకుంటే లక్షల మందితో ఉద్యమాలు చేయాల్సి వస్తుందన్నారు. ఎమ్మెల్యే శంకర్ చేసిన వ్యాఖ్యలపై శాసనసభ స్పీకర్, డీజీపీ, ఎన్నికల కమిషనర్, గవర్నర్‌కు ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు.

## ఒడిశా నుంచి గంజాయి రవాణా..

**శామీర్‌పేట, డిసెంబర్ 7 :** ఒడిశా నుంచి నగరానికి తరలిస్తున్న గంజాయిని శామీర్ పేట పోలీసులు పట్టుకున్నారు. ఏడుగురు సభ్యుల ముఠాను అదుపులోకి తీసుకుని, వారి నుంచి 26 కిలోల ఎండు గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. శనివారం శామీర్ పేట పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పేట్‌బషీర్‌బాగ్ ఏసీపీ రాములు వివరాలు వెల్లడించారు. హైదరాబాద్ ధూల్‌పేట్‌కు చెందిన అనికేశ్ సింగ్ పాతనేరస్తుడు. జైలులో ఏర్పడిన పరిచయంతో రాహుల్ ద్వారా ఒడిశా నుంచి గంజాయిని హైదరాబాద్‌కు తరలించి విక్రయించేందుకు పథకం వేశారు. ఇందులో భాగంగా ఒడిశా రాష్ట్రం, మల్కాన్‌గిరి జిల్లాకు చెందిన గంజాయి స్మగ్లర్ మీనాభాయిని ఫోన్‌లో సంప్రదించారు. కారులో గంజాయి తీసుకుని డ్రైవర్ నయన్‌దాస్, గీత మండల్, గీతమిస్త్రి, బాలికతో కలిసి హైదరాబాద్‌కు బయలుదేరి శామీర్‌పేట మండలానికి వచ్చారు. ఇక్కడ అనికేశ్ సింగ్, రోహిత్, రాజ్‌సింగ్, రాహుల్‌లు బైక్‌లపై ముందు వస్తుండగా కారు వెనకాల వస్తుంది. దీనిపై సమాచారం అందుకున్న మేడ్చల్ జోన్ ఎస్వోటీ, శామీర్‌పేట పోలీసులు శామీపేటలో కారును ఆపి తనిఖీ చేయగా దాదాపు రూ.13 లక్షల విలువ చేసే ఎండు గంజాయి ప్యాకెట్లు లభ్యమయ్యాయి.

# వెంకటేశ్వర స్వామికి సాల గ్రామ ధారణ



**మల్కాజిగిరి, డిసెంబర్ 7 (జనంసాక్షి) :** సైనిక్ పురి వినోభా నగర్ లోని శ్రీ వెంకటేశ్వరా స్వామి దేవాలయంలో స్వామి వారికి సాలగ్రామ మాలా ధారణతో పాటు హెూమం, అభిషేకం, కళ్యాణంను జరిపించ బడిందని బాలకృష్ణ కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. వెంకటేశ్వరా స్వామి కళ్యాణం భక్తులు ఆలయ కమిటీ సభ్యులు అంగరంగ వైభవంగా నిర్వాయించారు.అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని ఆలయంలోని వివిధ దేవత మూర్తులకు ప్రత్యేక పూజలు చేసారు. ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశారు.